

# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం




సంపుటి : 4 | సంచిక : 7 | సెప్టెంబర్ 13 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




# రేషన్ బియ్యంతో డీలర్ల దందా.. బినామీలదే రాజ్యం!

- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చౌక ధరల దుకాణాలపై ఆరోపణలు
- డీలర్ల స్థానంలో అనధికార వ్యక్తుల నిర్వహణ?
- రెవెన్యూ అధికారుల అండదండలున్నాయన్న ఆరోపణలు
- అక్రమ బియ్యం పక్కదారి పడుతోందా?
- డీలర్ల వ్యవహారంపై ఇంటెలజెన్స్ ఆరా?

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:సెప్టెంబర్ 12**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొన్ని రేషన్ దుకాణాలు బినామీల చేతుల్లో కొనసాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా పట్టణాలు, పురపాలకాల్లో విలీనమైన గ్రామాల్లో కొందరు రెగ్యులర్ డీలర్లు దుకాణాల నిర్వహణను ఇతరులకు అప్పగించి, నెలవారీగా కమీషన్లు తీసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. డీలర్ పేరు ఒకరిది.. దుకాణం నిర్వహిస్తున్నది మరొకరు అన్న పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

రెవెన్యూ అధికారుల అండదండలతోనా?

నిజామాబాద్ జిల్లాలో 760 రేషన్ దుకాణాలు, సుమారు 4,02,035 రేషన్ కార్డులు ఉన్నట్లు అందిన వివరాలు చెబుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో 583 రేషన్ దుకాణాలు, సుమారు 2,53,297 రేషన్ కార్డులు ఉన్నాయి.కార్డుల సంఖ్య పెరుగుతున్నా అందుకు అనుగుణంగా దుకాణాల ఏర్పాటు, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అనధికార వ్యక్తులు దుకాణాలు నిర్వహిస్తున్నారని, దీనికి కొందరు అధికారుల సహకారం ఉందని ఆరోపణలు వస్తున్నాయి.

నిబంధనలు ఏం చెబుతున్నాయి?

డీలర్ మృతి చెందినా, తొలగించినా లేదా రాజీనామా చేసినా నిర్ణీత నిబంధనల ప్రకారం కొత్త డీలర్‌ను నియమించాల్సి ఉంటుంది. అలాగే కార్డుల సంఖ్యకు అనుగుణంగా రేషన్ దుకాణాల సంఖ్య ఉండాల్సిన అవసరం ఉంది.అయితే కొన్ని ప్రాంతాల్లో డీలర్ ఖాళీలు ఏర్పడినప్పుడు ఇన్‌ఛార్జి బాధ్యతలు సమీపంలోని ఇతర డీలర్లకు అప్పగించడం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

(మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణలో కేబినెట్ విస్తరణ ఇంకెప్పుడు?

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 12**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా కాలంగా ఇరకాటంలో పెడుతున్న కేబినెట్ విస్తరణ వ్యవహారం ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది క్రమశిక్షణ రాహిత్యం ఆరోపణలతో కొండ సురేఖను మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయడంతో ప్రభుత్వం ఏర్పాటు అయినా నాటి నుంచి ఖాళీగా ఉన్న రెండు స్థానాలతో కలిపి ఇప్పుడు మొత్తం ఖాళీల సంఖ్య మూడు కు చేరింది, అయితే ఈ పరిణా మం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట ఇవ్వకపోగా సరికొత్త రాజకీయ సవాళ్లను తెచ్చిపెట్టింది పరిమితంగా ఉన్న ఈ మూడు మంత్రి పదవుల కోసం ఆశావహుల జాబితా చాటేడంత ఉండటం తో ఎవరికి మంత్రి పదవి ఇచ్చినా ఇతరుల నుంచి అసమ్మతి రేగే ప్రమాదం ఉండడం తో కేబినెట్ విస్తరణ ప్రక్రియ

(మిగతా 2వ పేజీలో..)



## కీలక పరిణామం.. కొండా సురేఖకు అధిష్ఠానం నుంచి పిలుపు

**మన దునియా,వరంగల్, సెప్టెంబర్ 12:**

మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఢిల్లీకి వెంటనే రావాలని ఆమెకు అధిష్ఠానం పెద్దల నుంచి సందేశం అందింది. మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖతో నిన్న (శుక్రవారం) తెలంగాణ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ స్వయంగా మాట్లాడారు. కొండా సురేఖకు కేబినెట్ స్థాయి పదవి ఇచ్చే

(మిగతా 2వ పేజీలో..)




## శాసనసభలో ప్రజా విశ్వాసం బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 12**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి ఈనెల 7న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు నేటితో ముగియనున్నాయి, కాగా.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు శాసనసభలో ప్రజా విశ్వాసం బిల్లు ను ప్రవేశపెట్టింది, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జన్ విశ్వాస్ చట్టం



(మిగతా 2వ పేజీలో..)

## ఈ ఒక్క ఫొటోతో ప్రపంచానికి షాకిచ్చిన మోడీ.. అంతా కుళ్లుకొని చస్తారు

**మన దునియా,న్యూఢిల్లీ:సెప్టెంబర్ 12**

అమెరికాకు షాక్.. యూరప్ కంట్రీలకు షాక్. పాకిస్తాన్ నుంచి మొదలు పెడితే మనకు వ్యతిరేకంగా ఉన్న ప్రతి దేశం కుళ్ళుకునిచస్తుంది. తట్టుకోలేక గుండెలు బాదుకుంటుంది.

**ఇదంతా చేసింది నరేంద్ర మోడీ.**

ఢిల్లీలోని భారత మండపం వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి నరేంద్ర మోడీ నాయకత్వం వహించారు. ఈ సమావేశానికి చైనా అధ్యక్షుడు షి జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్.. ఇంకా చాలామంది హాజరయ్యారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ మీడియా మొత్తం కూడా ఢిల్లీ నగరం మీదనే దృష్టి పెట్టింది. ముఖ్యంగా అమెరికన్ మీడియా.. ఈ సమావేశం మీద నెగిటివ్ వార్తలను ప్రసారం చేయడం మొదలుపెడుతోంది. ఇండియా.. చైనా మధ్య సయోధ్య కుదరదని.. రష్యా అంత ఈజీగా ఇండియాను నమ్మదని ఇంకా అనేక రకాలుగా వెస్ట్రన్ మీడియా వక్రీకరణలకు పాల్పడింది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి మొదలు పెడితే.. పాకిస్తాన్ ప్రధాని వరకు నరేంద్ర మోడీ అందరికీ ఏకకాలంలో షాక్ ఇచ్చారు. ఒకే ఒక ఫోటో ద్వారా వాళ్లందరి నోర్లు మూయించారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు తొలి రోజే నరేంద్ర మోడీ అద్భుతాన్ని ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్ పింగ్ చేతులు కలిపి నవ్వులు చిందించారు. ఈ ఫోటోను సోషల్ మీడియాలో నరేంద్ర మోడీ షేర్ చేశారు. ఒక ఫోటో ద్వారా అమెరికా నుంచి మొదలుపెడితే వెస్ట్రన్ దేశాల వరకు గట్టి స్టేట్మెంట్ ఇచ్చారు నరేంద్ర మోడీ. ఇది సమ్మిట్ మొత్తానికే హైలెట్. కాగా జిన్ పింగ్ నవ్వడం ఇదే

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## శాసనసభలో ప్రజా విశ్వాసం బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు!

(మొదటి పేజీ తరువాయి)

తరహా లోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకు వచ్చింది, ప్రజా విశ్వాసం చట్టం బిల్లును మంత్రి శ్రీధర్ బాబు, శనివారం శాసనసభలో ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో వ్యాపారా ల నిర్వహణ సులభ తరం చేయడం, పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, అంతేకాకుండా నమ్మకమైన పాలన ను అందించడమే దీని ప్రధాన ఉద్దేశమని అని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

## కీలక పరిణామం.. కొండా సురేఖకు అధిష్ఠానం నుంచి పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

యోచనలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తుంది. వరంగల్ జిల్లాలోని గీసుకొండలో కొండా సురేఖ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె కుమార్తె సుస్మిత పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు పరకాల అసెంబ్లీ స్థానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పార్టీ క్రమశిక్షణ కమిటీ కొండా సురేఖను వివరణ కోరింది. ఈ సందర్భంగా కమిటీకి ఆమె రెండు లేఖలు రాశారు. ఈ వ్యవహారంపై క్రమశిక్షణ కమిటీ.. పీసీసీ చీఫ్‌కు నివేదిక అందించింది. ఈ నివేదికను పార్టీ అధిష్ఠానానికి తెలంగాణ పీసీసీ చీఫ్ అందించారు. ఈ నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేశారు. అయితే తాను ఎమ్మెల్యేగా కొనసాగుతానని స్పష్టం చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉంటానని పేర్కొన్నారు. మరో వైపు ఫేస్‌బుక్ వేదికగా 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్' అంటూ ఆమె పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. అయితే దీంతో తనకు సంబంధం లేదని కొండా సురేఖ ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అలాంటి వేళ.. కొండా సురేఖను పార్టీ అధిష్ఠానం ఢిల్లీ రావాలంటూ సందేశం పంపడం వెనుక బలమైన కారణం ఉండి ఉంటుందనే ఓ ప్రచారం సాగుతోంది.

## ఈ ఒక్క ఫొటోతో ప్రపంచానికి షాకిచ్చిన మోడీ.. అంతా కుళ్లుకొని చస్తారు

(మొదటి పేజీ తరువాయి)

తొలిసారి అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. డాలర్ పెత్తనానికి చెక్ పెట్టడం.. అన్ని దేశాల కరెన్సీలలో వ్యాపారాలు సాగించడం.. వ్యూహాత్మక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం.. ముఖ్యంగా ఎగుమతులు.. దిగుమతుల విషయంలో పకడ్బందీగా వ్యవహరించడం వంటి నిర్ణయాలను ఈ సదస్సులో తీసుకోబోతున్నారు. డాలర్ పెత్తనానికి చెక్ పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో.. అమెరికా ఈ సదస్సు మీద కుళ్లు కొనిచస్తోంది. అయినప్పటికీ నరేంద్ర మోడీ ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా ఈ సదస్సును అత్యంత గొప్పగా నిర్వహిస్తున్నారు. అందువల్లే ఢిల్లీ లో జరుగుతున్న ఈ సదస్సు కు సంబంధించిన వార్తల విషయంలో గ్లోబల్ మీడియా విపరీతమైన ఆసక్తిని చూపిస్తోంది. రెండో రోజు సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

## బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?: కేటీఆర్

అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు. "ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యాయి?" అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందరగోళం నేపథ్యంలో ముఖ్యమంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని కేటీఆర్ ఆరోపించారు. 2025లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఆరోపించారు. "మేం పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఎదురైన అసౌకర్యంతో మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మ్యాగీ అర్ధాంతరంగా వైదొలిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు. స్వదేశానికి చేరుకున్న తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. మ్యాగీ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం సైతం సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామాలపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.

# తెలంగాణలో కేబినెట్ విస్తరణ ఇంకెప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.. తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూ ర్తం కుదిరిందా? కాస్త అటు ఇటుగా.... ఫలానా టైంలో చేసేద్దామని పార్టీ పెద్దల మధ్య చర్చ జరుగుతోందా? రాజకీయ యుద్ధానికి వేదిక అవుతున్న అసెంబ్లీ సమావేశాలు మిగిసిన వెంటనే కేబినెట్ విస్తరణపై క్లారిటీ ఇచ్చేస్తారా? ఆశావహులు ఆల్రెడీ ఢిల్లీ విమానాలు ఎక్కేశారన్నది నిజ మేనా? అనే ప్రశ్నలు కాంగ్రెస్ వర్గాల్లో తిరుగుతున్నాయి, అయితే విశ్వాసనీ య సమాచారం ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టి ఉన్న 22a పై ఆఖరు రోజున చర్చించబో తుందని సమాచా రం. ఆ సందర్భంగా నే... అన్ని రకాల వివరాలను బయటపెట్టాలని డిసైడ్ అయినట్టు తెలుస్తోంది. ఆ భూములకు సంబం ధించిన అనుమానా లను నివృత్తి చేస్తూ... రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారు. అలాగే.... సీఎం రేవంత్ రెడ్డి కూడా సుదీర్ఘంగా క్లారిఫికే షన్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ప్రతిపక్షం బీఆర్ఎస్ పదేపదే ఇదే అంశాన్ని ప్రస్తా వించిన క్రమంలో... దానిపై కొంత అటెన్ష న్ వచ్చింది. కానీ... ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం సభలో లేదు. అయినాసరే... అపోజిషన్ లేవనెత్తి న అంశాలకు సమా ధానం చెప్పడంతో పాటు గట్టిగా టార్గెట్ చేస్తూ వివరాలన్నిం టిని బయట పెట్టా లని డిసైడ్ అయ్యిం దట ప్రభుత్వం. అదంతా ఒక ఎత్తయితే... అసెంబ్లీ సమావేశాలు ముగిశాక క్యాబినెట్ విస్తరణపై క్లారిటీ వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు పార్టీ నాయకులు. అసెంబ్లీ సమావేశాల తర్వాత క్యాబినెట్ విస్తరణ పై క్లారిటీ వస్తుందని చాలా మంది కాంగ్రెస్ నేత లు నమ్ముతున్నారు. ఆశావాహులు ఇప్పటికే హస్తిన వెళ్లి ప్రయత్నాలు కూడా చేసుకుంటున్నారట. ప్రభుత్వంలో ఇప్పుడు మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఆ మూడింటిని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు భర్తీ చేస్తారా.... అం టూ ఎప్పటికప్పుడు ఎదురు చూస్తున్నా రు, రకరకాల చర్చలు జరిగిపోతున్నాయి. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన వెంటనే విస్తరణ ఉంటుందని భావించారు. అయితే... ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు ముగింపునకు సమయం దగ్గర పడటంతో అందరి దృష్టి విస్తరణ మీదికి మళ్లుతోంది. ఈక్రమం లోనే... దసరా లోపు ఆ పని పూర్తి కావచ్చన్న మాటలు వినిపిస్తున్నాయి కాంగ్రెస్ వర్గాల నుంచి. దసరా కానుకగా క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఆశావహులందరికీ ఇండికేషన్స్ వెళ్తున్నాయట. అయితే... ఆ లోపు సీఎం రేవంత్ రెడ్డి కూడా కొంత కసరత్తు చేయాల్సి ఉంటుంది. సామాజిక సమీకరణ లతో పాటు అధిష్టా నంతో మరోసారి చర్చించాల్సి ఉంటుంది. ఆ సంగతులు ఎలా ఉన్నా... మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న నాయకు లకు దసరాలోపు గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అయితే ప్రస్తుతానికి సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల మీదనే ఫోకస్ చేశారు. అవి గనుక ముగిస్తే... ఇక దృష్టి మొత్తం కేబినెట్ మీదికే మళ్లుతుందని చెప్పుకుంటున్నారు. అయితే.... దసరాకి, లేదంటే ఆలోపే విస్తరణ ఉండే అవ కాశం ఉండవచ్చన్న ప్రచారం మాత్రం కాంగ్రెస్ నేతల్ని ఊరిస్తోంది.

# రేషన్ బియ్యంతో డీలర్ల దందా.. బినామీలదే రాజ్యం!

రెండు.. మూడు దుకాణాల బాధ్యత ఒకరికే!

అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన డీలర్లపై చర్యలు తీసుకున్న సందర్భాల్లో ఆయా దుకాణాల బాధ్యతలను సమీప డీలర్లకు అప్పగిస్తున్నారని సమాచారం. దీంతో కొందరు డీలర్లు ఒకేసారి రెండు, మూడు దుకాణాల బాధ్యతలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇదే అవకాశంగా తీసుకుని ఆర్థికంగా బలంగా ఉన్న కొందరు డీలర్లు దుకాణాలను ఇతరులకు అనధికారికంగా అప్పగించి కమీషన్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. డీలర్ కాకుండా మరొక వ్యక్తి వేలిముద్రల ఆథరైజేషన్‌తో రేషన్ పంపిణీ చేయడం ఎలా సాధ్యం? అధికారుల తనిఖీల్లో ఇది ఎందుకు బయటపడటం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కామారెడ్డిలోనూ అదే పరిస్థితా?

బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, పిట్లం, బిక్కనూర్, గాంధారి, ఎల్లారెడ్డి తదితర ప్రాంతాల్లో రేషన్ దుకాణాల నిర్వహణపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అసలు దుకాణం ఎవరి పేరుపై ఉంది?

నిర్వహిస్తున్నది ఎవరు?

రేషన్ బియ్యం పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరుతోందా?

ఎక్కడైనా బియ్యం పక్కదారి పడుతోందా?

అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

రాజకీయ ఒత్తిళ్లే కారణమా?

ఉమ్మడి జిల్లా పరిధిలో కార్డుల సంఖ్యకు అనుగుణంగా కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటుకు పాలనా, రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న చర్చ కూడా ఉంది. దీంతో అధికారులు నిర్ణయాలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెగ్యులర్ డీలర్లు లేని దుకాణాల్లో అనధికార వ్యక్తులు పాగా వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో తనిఖీలు, చర్యలు ఎందుకు కనిపించడం లేదన్నదే అసలు ప్రశ్న. ఇంటెలిజెన్స్ ఆరా.. నిజాలు బయటపడతాయా? రేషన్ డీలర్ల అక్రమాలు, బినామీ నిర్వహణ, రేషన్ బియ్యం పక్కదారి వ్యవహారాలపై ఇంటెలిజెన్స్ స్థాయిలో ఆరా జరుగుతోందన్న చర్చ నేపథ్యంలో అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయా? అన్న ఆసక్తి నెలకొంది.

బినామీల చేతుల్లో కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రేషన్ దుకాణాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## తెలంగాణలో ఆగని వానలు.. మరో వారం పాటు వర్ష సూచన

హైదరాబాద్‌లోనూ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి.

ఆరోగ్య శాఖ హెచ్చరిక



వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది. ప్రధానంగా దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరికైనా ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number
సెప్టెంబర్ | ఆదివారం | 13 | 2026



# ఖైరతాబాద్ పరిధిలో ట్రాఫిక్ రూల్స్

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 12**

వినాయక చవితి వేడుకల్లో భాగంగా అందరి దృష్టిని ఆకర్షించే ఖైరతాబాద్ మహా గణేషుని దర్శనాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో నగర ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. నేటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో కఠిన ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని నగర ట్రాఫిక్ జెయింట్ కమిషనర్ డి,జోయెల్ డేవిస్, స్పష్టం చేశారు. ప్రతి ఏటా ఖైరతాబాద్ భారీ గణపతిని దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో రద్దీ ఉంటుందని అంచనా వేస్తున్న పోలీసులు, ఎలాంటి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు ప్రధాన రహదారులపై వాహ నాల రాకపోకలను నియంత్రిస్తూ ప్రత్యా మ్నాయ మార్గాలను కేటాయించారు.

**వాహన మార్గాలు..**

భక్తుల రద్దీని బట్టి పోలీసులు పలు ప్రాంతాలలో వాహనాలను దారి మళ్లిస్తున్నారు. పీవీ విగ్రహం వైపు నుంచి వచ్చే వాహనాలను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. పాత పీఎస్ సైఫాబాద్ వైపు నుంచి వచ్చే



వాహనాలను రాజ్ దూత్ లైన్ ద్వారా ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తున్నారు. ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాలు మింట్ కాంపౌండ్ వద్ద సెక్రటేరియట్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లా లని సూచించారు. అదేవిధంగా నెక్లెస్ రోటరీ వైపు నుంచి మింట్ కాంపౌండ్ వైపు వచ్చే వాహనా లను సెక్రటేరియట్ జంక్షన్ అలాగే ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు మళ్లిస్తున్నారు. నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వెళ్లే వాహనాలను ఖైర తాబాద్ పోస్ట్ ఆఫీస్ వద్ద పాత పీఎస్ సైఫాబాద్ వైపు దారి మళ్లిస్తున్నారు.

# పర్యావరణ హితంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

**మందమర్రి ఏరియా జి.ఎమ్. ఎన్. రాధాకృష్ణ.**

**మన దునియా, సెప్టెంబర్ 12,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ఏరియాలోని సి.ఇ.ఆర్. క్లబ్‌లో శనివారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఉద్యోగులకు, ప్రజలకు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగిందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పాల్గొని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా జి.ఎమ్. మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పి వో పి) తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు తీవ్రంగా కాలుష్యం చెంది, నీటిలో జీవించే జలచరాలు నశిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని పిలుపునిచ్చారు.కాలుష్య నివారణే ధ్యేయంగా మందమర్రి ఏరియాలో సింగరేణి యాజమాన్యం వేలాది మొక్కలను నాటిందని గుర్తుచేశారు. ఆనాడు మనం నాటిన చిన్న మొక్కలే నేడు మహావృక్షాలుగా మారి మందమర్రి పట్టణానికి స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను (ప్రాణవాయువును) అందిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.విఘ్నేశ్వర పూజ అంటేనే ప్రకృతి ఆరాధన అని జి.ఎమ్. పేర్కొన్నారు. గణపతి జననం నుండి ఆయన నిమజ్జనం వరకు ప్రతి ఘట్టం ప్రకృతితోనే ముడిపడి ఉందన్నారు. వినాయకునికి సమర్పించే 21 రకాల పత్రి (ఆకులు) కేవలం పూజాద్రవ్యాలు మాత్రమే కావని, అవన్నీ మానవాళికి ఆరోగ్యాన్ని ఇచ్చే దివ్యమైన మూలికలని



తెలిపారు. ప్రకృతి సమానత్వాన్ని, పర్యావరణ పరిరక్షణను చాటిచెప్పే వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకొని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం, జి .ఎల్ .ప్రసాద్, శాంతి ఖనీ ఏజెంట్, సంతోష్ కుమార్, డి జి ఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, మందమర్రి ఏరియా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి కౌన్సిల్ మెంబర్. ఈ రాజేశ్వరరావు,ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి , సీనియర్ పిఓ సత్యనారాయణ ,అధికారులు, గుర్తింపు సంఘాల ప్రతినిధులు, సిబ్బంది , ఉద్యోగులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కీ బిగ్ షాక్.. బీజేపీలోకి మండల సీనియర్ నాయకులు మామిండ్ల మోహన్ రెడ్డి.





**నియోజకవర్గంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ.**

**మన దునియా,నల్లబెల్లి: సెప్టెంబర్ 12**

నల్లబెల్లి మండలం మామిండ్లవీరయ్యపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల మోహన్ రెడ్డి గారు బీఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు.నల్లబెల్లి మండల బీజేపీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ గారి అధ్యక్షతన, బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో మామిండ్ల మోహన్ రెడ్డి బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ..బీజేపీకి రోజురోజుకూ ప్రజల నుంచి,వివిధ పార్టీల నాయకులు మరియు కార్యకర్తల నుంచి పెరుగుతున్న మద్దతుకు ఈ చేరిక నిదర్శనమన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసి,ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.అనంతరం పార్టీలో చేరిన మోహన్ రెడ్డి మాట్లాడుతూ..దేశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మరియు నర్సంపేట నియోజకవర్గంలో రాణా ప్రతాప్ రెడ్డి ప్రజలకు చేస్తున్నసేవ విధానం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్ రావు, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి,ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం క్రాంతి కుమార్,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ పాల్గొన్నారు.

## పేటలో పారిశుధ్యం అస్తవ్యస్తం - రోగాల బారిన 25వ వార్డు ప్రజలు

**మన దునియా,చిలకలూరిపేట:**

పట్టణంలోని 25వ వార్డు (డివిజన్-2) పరిధిలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా గాలికి వదిలేసినట్లు తయారైంది. అసలు ఈ పట్టణంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వ్యవస్థ ఉందా? లేదా? అన్న అనుమానాలు స్థానికులలో వ్యక్తమవుతున్నాయి.మురుగు కాల్వలు పూడికతీతకు నోచుకోక ఏళ్లు గడుస్తున్నట్లుగా పూర్తిగా నిండిపోయి ప్రవహిస్తున్నాయి. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. మురుగునీరు ఏకంగా త్రాగునీటి పైపుల మీదుగా పారుతుండటంతో నీరు కలుషితమై ప్రజలు తీవ్ర రోగాల బారిన పడుతున్నారు.ఇళ్లల్లోంచి వచ్చే వ్యర్థ జలాలను పంపే చిన్న పైపులు సైతం డ్రైనేజీ నీటిలో పూర్తిగా మునిగిపోయాయంటే అక్కడ పారిశుధ్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఈ దుస్థితి కారణంగా ఇప్పటికే అనేకమంది స్థానికులు డయేరియా, విష జ్వరాలు, ఇతర వైరల్ వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే, ఈ ప్రాంతంలో పెను ప్రజారోగ్య విపత్తు తప్పదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## లబ్ధిదారులకు దసరా నుంచి కొత్త పింఛన్లు?

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 12**



తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు రేవంత్ రెడ్డి,సర్కార్ శుభవార్త చెప్పింది. దసరా పండుగ కానుకగా అర్హులైన పేదలకు కొత్త పింఛన్ల ను అందించేందుకు రేవంత్ సర్కార్ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు తెలిసింది ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి పరిశీలనను పూర్తి చేయాలని అధికార యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.50 లక్షల కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఈ మేరకు ఇప్పటికే అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి నేరుగా అధికారుల బృందం వెళ్లనుంది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి, నిజమైన అర్హతలను పరిశీలిం చి తుది జాబితాను సిద్ధం చేయనున్నా రు. ఆగస్టు 9 నుంచి ప్రారంభమైన ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. వివిధ వర్గాల నుంచి వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించేం దుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

దసరా నుంచి పింఛన్ల పంపిణీ?

అర్హత సాధించిన లబ్ధిదారులకు దసరా పండుగ నుంచి పింఛన్ సొమ్మును అందించడానికి ప్రభుత్వం సర్వసన్న ద్ధమైంది. దీనికోసం అవసరమైన బడ్జెట్ ను కూడా ఇప్పటికే కేటాయించారు. దివ్యాంగులు, డయాలసిస్ రోగులు, ఫైలేరియా బాధితు లు, చేనేత అలాగే గీత కార్మికులు, వితం తువులు, ఒంటరి మహిళల దరఖాస్తు లను ప్రాధాన్యత వారీగా పరిశీలిస్తున్నారు. వితంతు పింఛన్ల కోసం భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలకు కోర్టు ఉత్తర్వులు లేదా ఏడాది కాలంగా ఒంటరిగా ఉంటున్న ట్లు రుజువులు సమర్పించాల్సి ఉంటుంది. అయితే కొన్ని వర్గాలకు ధ్రువీకరణ పత్రాల జారీలో ఎదురవుతు న్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సర్టిఫికెట్లు లేకపోయి నా దరఖాస్తు చేసు కునే వెసులుబాటు కల్పించారు.

## మాకు ఫ్రీ బస్సు వద్దు!

**మన దునియా,మహబూబాద్ జిల్లా:సెప్టెంబర్ 12**



మ హా బూ బా బా ద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట లో గతంలో మాదిరిగా ఆర్డినరీ సర్వీస్ లతో పాటు ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపాలని మహిళలు ధర్నా నిర్వహించారు. గతంలో ఫ్రీ బస్సు లేనప్పుడు అన్ని బస్సులు కొత్తపేట బస్ స్టాప్ వద్ద ఆపేవారని,ఫ్రీ బస్సు వచ్చాక అస్సలు బస్సులే ఆపడం లేదని మహిళా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏజెన్సీ నుండి 12 గ్రామాల ప్రజలు గత సుమారుగా 40 ఏళ్ల నుంచి కొత్తపేట బస్టాండ్ నుండి వివిధ ఊర్లకు వెళ్లేవరని , ఇప్పుడు ఆపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గతిలేక ప్రవేట్ వాహనాల్లో అధిక డబ్బులు చెల్లించి ప్రైవేట్ వాహనాల్లో వెళ్ళవలసి వస్తుందని వారు వాపోయారు.మహిళలను చూస్తే ఖాళీగా వున్న బస్సు లు కూడా ఆపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఆగిన బస్సులు రెండేళ్ల నుండి ఎందుకు ఆగడం లేదని మహిళలు ప్రశ్నించారు. ఫ్రీ బస్సు లేకపోయి న పర్వాలేదు కొత్తపేట బస్టాండ్ వద్ద బస్సులు మాత్రం ఆపాలని మహిళల వేడుకుంటున్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ప్రవేట్ ట్రావెల్స్ బస్సు

**మన దునియా,ఏలూరు జిల్లా:సెప్టెంబర్ 12**



ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది, ట్రావెల్స్ బస్సు ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా 24 మంది గాయపడిన ట్లు సమాచారం. ఈ సంఘటన ఏలూరు జిల్లా చింతలపూడి మండలం యండపల్లి గ్రామ సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే పై శనివారం ఉదయం జరిగింది. హైదరాబాద్ నుండి విజయనగరం వెళ్తున్న లారీని ప్రవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది.

మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం

# భద్రకాళి బండ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి





**గ్రీనరీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి**

**మన దునియా,హనుమకొండ జిల్లా:సెప్టెంబర్ 12**

భద్రకాళి బండ్‌ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శనివారం భద్రకాళి బండ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటికే పూర్తయిన బండ్ అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రకాళి బండ్ అభివృద్ధిలో భాగంగా గ్రానైట్ పనులు, పాత్‌వేలు, గ్రీనరీ, లైటింగ్, డ్రైనేజీ తదితర పనులు పూర్తయినట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ భద్రకాళి బండ్ కు సంబంధించిన అభివృద్ధి పనులలో మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భద్రకాళి బండ్ పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ గ్రీనరీని మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలని, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి బండ్‌ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసే లక్ష్యానికి అనుగుణంగా చేపట్టిన అన్ని పనులను సమన్వయంతో, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవి కుమార్, డీఈలు, ఏఈలు,హార్టికల్చర్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఆరోగ్య రంగానికి 64.100 కోట్లు: కేంద్ర మంత్రి జేపీ నడ్డా!

**మన దునియా,అమరావతి:సెప్టెంబర్ 12**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం ఉండవల్లి లోని ముఖ్య మంత్రి నివాసములో ఈ సమావేశం జరిగింది, ఆంధ్రప్రదేశ్ పర్యటన లో భాగంగా..కేంద్ర మంత్రి జేపీ నడ్డా.. ఏపీ ఆరోగ్య రంగానికి కేటాయింపులపై కీలక ప్రకటన చేశారు.. విజయ వాడలోని ఓల్డ్ గవర్న మెంట్ హాస్పిటల్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను కేంద్ర మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్ర బాబు నాయుడు,తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జేపీ నడ్డా మాట్లాడుతూ.. ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ దేశవ్యాప్తంగా ఆరోగ్య సదుపాయా లను అభివృద్ధి చేస్తు న్నామని అన్నారు. కోవిడ్ సమయంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తు న్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యరంగాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.64,100 కోట్లు ఖర్చు చేస్తున్నామని జేపీ నడ్డా వెల్లడించా రు. రాష్ట్రానికి 24 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 26 ల్యాబొరేటరీలు మంజూరు చేశామని తెలిపారు. ఇప్పటికే 500 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటు లోకి వచ్చాయని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో ఆయుష్మా న్ ఆరోగ్య సేవా మందిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.కాంప్రహెన్సివ్ హెల్త్ కేర్‌పై దృష్టి 2017లో కొత్త హెల్త్ పాలసీని తీసుకొచ్చా మని నడ్డా తెలిపారు. కేవలం వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించే క్యూరేటివ్ హెల్త్ కేర్ విధానం నుంచి కాంప్రహెన్సివ్ హెల్త్ కేర్ వైపు భారత్ ముందుకు సాగుతోందన్నారు.

## పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం పట్ల హర్షం

**మంత్రి సీతక్కకు పంచాయతీరాజ్ చాంబర్ ప్రతినిధుల అభినందనలు**

**గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతంపై విస్తృత చర్చ**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 12**

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018 సవరణ బిల్లుకు శాసనమండలిలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఈ సవరణ బిల్లును శాసనమండలిలో ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బిల్లు ఆమోదం పొందినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్దార్థ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల జిల్లా పరిషత్ అధ్యక్షులు, చైర్‌పర్సన్లు మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం--2018 సవరణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలకు వారు ధన్యవాదాలు తెలిపారు.సమావేశంలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, స్థానిక సంస్థలకు నిధుల విడుదల, పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, జిల్లా పరిషత్ అధ్యక్షులు, చైర్‌పర్సన్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించినట్లు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎల్ శివ శంకర్ రెడ్డి మీడియా తెలిపారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి సీతక్కతో గ్రామీణ పాలనకు సంబంధించిన పలు అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు ఎల్. శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ, వెంకటరాములు, ఆయా జిల్లాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, ఇతర బాధ్యులు పాల్గొన్నారు..



## ప్రముఖ కవి సుద్దాల అశోక్ తేజకు ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారం

**మన దునియా,కరీంనగర్ జిల్లా:సెప్టెంబర్ 12**



తెలుగు భాష సంరక్షణ సంఘం తెలంగాణ సాహితి సంస్థ ఏటా ప్రధానం చేస్తున్న రాష్ట్రస్థాయి బుర్ర నర్సమ్మ- లింగారెడ్డి,స్మారక తెలంగాణ తెలుగు తేజం,పేరుతో ఇచ్చే సాహిత్య పురస్కారం 2026 కు ప్రముఖ కవి జాతీయ సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఎంపికయ్యారు.ఈ మేరకు పురస్కార కమిటీ చైర్మన్ అవా ర్డు వ్యవస్థాపకులు కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి,ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధ్యాసం సేనాధిపతి శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఈ పురస్కార ప్రధాన ఉత్సవం ఈ నెల 22న కరీంనగర్ పట్టణంలో నిర్వహించనున్నట్లు వివరించారు. తెలుగు భాషకు తెలంగాణ మట్టి బిడ్డలు చేసిన అమూల్య సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించనున్నట్లు పేర్కొన్నారు.

## సోమవారం పీజీఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు రద్దు..

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల**

**మన దునియా,**



పల్నాడు జిల్లాలో ఈ నెల 14న జిల్లాలో నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం వినాయక చవితి పర్వదినం కారణంగా ప్రభుత్వ సెలవు కావడం తో జిల్లాలో పీజీఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేయడం జరుగు తుందన్నారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని కోరారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అదేవిధంగా అర్జీదారులు తమ సమస్యలను ఆన్ లైన్ లో వీవవనిశీఝఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు తమ అర్జీలు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కష్టకాలంలో అండగా నిలిచిన ధర్మారం గల్ఫ్ అసోసియేషన్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా:సెప్టెంబర్ 12:**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామంలో ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిట్యాల భీమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. భీమేష్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు భరోసా కల్పించారు.విదేశాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన వారికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి, సభ్యులు చిట్యాల రాజు, చిట్యాల శేఖర్, గుమ్ముల లింగేశ్వర్, గుమ్ముల గంగన్న, సుందిల్ల రాజన్న, ఎర్రోళ్ల ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.మృతురాలి కుటుంబానికి ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వినాయక చవితి పండుగ కారణంగా సోమవారం గ్రీవెన్స్ రద్దు

**జిల్లా అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్**

**పల్నాడు జిల్లాలో సెప్టెంబర్ 12:**



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సోమవారం (సెప్టెంబర్ 14వ తేదీ) ప్రభుత్వ సెలవు దినం కావడంతో, ఆ రోజు నరసరావుపేట లోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి వారం నిర్వహించే 'గ్రీవెన్స్' (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం) రద్దు చేయడం జరిగిందని, పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి IPS ,. ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీస్ శాఖకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించిన బ్రిక్స్... దౌత్యపరంగా భారత్‌కు అద్భుత విజయం

**మన దునియా,న్యూఢిల్లీ:సెప్టెంబర్ 12**

భారతదేశానికి దౌత్యపరంగా మరో అద్భుత విజయం దక్కింది. భారత్ అధ్యక్షతన జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం లభించింది.బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో తొలిరోజు చర్చల ముగింపులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ... న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం పొందినట్టుగా ప్రకటించారు. "ఏ సభ్య దేశం కూడా ఎలాంటి అభ్యంతరం లేవనెత్తలేదు. న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026 ఏకగ్రీవంగా ఆమోదించబడింది" అని ప్రధాని మోదీ తెలిపారు.బ్రిక్స్ సభ్య దేశాలైన ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈల మధ్య పశ్చిమాసియా వివాదంపై తీవ్ర విభేదాలు నెలకొన్నాయి. అయితే వీటన్నింటిని అధిగమించి బ్రిక్స్ కూటమి శనివారం ఏకాభిప్రాయంతో ఈ డిక్లరేషన్ ప్రకటనను ఆమోదించింది.అయితే న్యూఢిల్లీ డిక్లరేషన్ ఏకగ్రీవంగా ఆమోదం పొందడంలో భారత్ తన దౌత్య నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఎందుకంటే ఏ ఒక్క సభ్య దేశం కూడా ఈ డిక్లరేషన్‌పై ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. అయితే ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం...ఈ డిక్లరేషన్‌కు సంబంధించిన చర్చలు తెల్లవారుజామున 4 గంటల వరకు కొనసాగాయి . ఆ తర్వాత అన్ని పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. బ్రిక్ కూటమిలో డిక్లరేషన్ ఆమోదం పొందడం అంత తేలికైన విషయం కాదు. ఎందుకంటే బ్రిక్స్ అనేది ఏకాభిప్రాయం ఆధారిత కూటమి... అంటే ఏ ఒక్క సభ్య దేశమైనా తుది జాయింట్ డిక్లరేషన్‌ను అడ్డుకోగలదు.ఇక, వాస్తవానికి ఈ జాయింట్ డిక్లరేషన్‌కు సంబంధించి అనేక సున్నితమైన, వివాదాస్పద అంశాలపై బ్రిక్స్ దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వివిధ దేశాల వ్యూహాత్మక, భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కారణంగా చర్చలు సుదీర్ఘంగా సాగాయి. అందువల్ల ఏకాభిప్రాయాన్ని సాధించే ప్రయత్నంలో భాగంగా భారతదేశం అన్ని పక్షాలతో నిరంతరం సంప్రదింపులు జరిపింది.ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అటు ఇరాన్‌తో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే. పశ్చిమ ఆసియాకు సంబంధించిన అనేక ప్రాంతీయ, భౌగోళిక రాజకీయ సమస్యలపై




ఈ దేశాల వైఖరులలో తీవ్రమైన విభేదాలు ఉన్నాయి. దీంతో ఈ దేశాలను జాయింట్ డిక్లరేషన్‌కు అంగీకరించేలా చేయడం భారతదేశానికి ఒక పెద్ద దౌత్యపరమైన సవాలుగా మారింది. వివిధ సమస్యలపై భిన్నమైన వైఖరులు ఉన్నప్పటికీ.. భారతదేశం చర్చల ద్వారా ఒక మధ్యేమార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆమోదంలో భారత్ సాధించిన దౌత్యపరమైన పురోగతిని చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నారు.ఇదిలాఉంటే, మారుతున్న ప్రపంచాన్ని కాలం చెల్లిన సంస్థలతో నడిపించలేమని బ్రిక్స్ సమావేశంలో ఈరోజు జరిగిన చర్చ స్పష్టం చేస్తుంది. ప్రాతినిధ్యం, స్పందన, నియమాల రూపకల్పనలో సంస్కరణలు అత్యవసరంఅని ప్రధాని మోదీ తొలి రోజు తన ముగింపు ప్రసంగంలో పేర్కొన్నారు. భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలోనూ, వాటిని నియంత్రించే నియమాలలోనూ గ్లోబల్ సౌత్‌కు సమాన భాగస్వామ్యం ఉండాలని ఆకాంక్షించారు. నిర్ణయాలకు, వాటి ఫలితాలకు మధ్య ఉన్న అంతరాన్ని భాగస్వామ్యం, సామూహిక చర్యల ద్వారా పూడ్చాలనిఅన్నారు. "ఈ రోజు ఆమోదించిన న్యూఢిల్లీ ప్రకటన మన ఉమ్మడి సంకల్పానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను స్పష్టమైన ఫలితాలుగా మార్చడం ఇప్పుడు మన బాధ్యత" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# దేవగిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ కమిటీ సమావేశం





**మన దునియా, వాజేడు, సెప్టెంబర్ 12**

ములుగు జిల్లాలో ని ఈరోజు దేవగిరి పట్టణం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బండి మధు అధ్యక్షతన గ్రామ యూత్ కమిటీ సమావేశం నిర్వహించడం కార్యక్రమా న్ని మండల పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి మధు గ్రామ కమిటీ అధ్యక్షులు కుందూరు సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు బాబ్లు గ్రామ ఉపసర్పంచ్ ఇటీబొయిన రాజు గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు యువ నాయకులు పాల్గొన్నారు వీరందరి సమక్షంలో దేవగిరి పట్ట ణం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ నూతన అధ్యక్షుడు ఉపాధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు యూత్ కమిటీ సభ్యులు ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ యూత్ అధ్యక్షుడిగా కోరిక పూర్ణచంద్రనాయక్ ఉపాధ్యక్షుడిగా కడారి రమేష్ గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జన్ను ప్రశాంత్ ఎన్నుకోవడం జరిగింది మరియు సోషల్ మీడియా రామ యూత్ ఇన్చార్జిగా రుద్రారపు ఆకాష్ అలాగే నూతన యూత్ కమిటీ సభ్యులను కూడా ఎంపిక చేయడం జరిగింది.నూతనంగా ఎన్నికైన నాయకులు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీలకు కట్టుబడి గ్రామంలోని యువతను ఏకం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు

# నకిలీ మీడియా అక్రెడిటేషన్ కార్డుపై పోలీసులకు ఫిర్యాదు

**మార్కెట్లో అక్రిడేషన్ కార్డ్**

**బోగస్ మీడియా అక్రెడిటేషన్ కార్డులను తయారు చేయడం, వినియోగించడం పేర్కొన్న ఎన్. పద్మశ్రీ.. అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

వాట్సప్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో పి. శ్రీనివాస్ అనే వ్యక్తి పేరుతో నకిలీ మీడియా అక్రెడిటేషన్ కార్డు చెలామణి అవుతున్న నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్. పద్మశ్రీ తెలిపారు.ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో.. సదరు అక్రెడిటేషన్ కార్డు సమాచార పౌర సంబంధాల శాఖ, నిజామాబాద్ జిల్లా కార్యాలయం నుంచి జారీ కాలేదని స్పష్టం చేశారు.ఐఏఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మి శిఖరం నుంచి పతనం.. మళ్లీ బాధ్యతల వైపు : వై. శ్రీలక్ష్మి పరిపాలనా ప్రయాణం

ఫేక్ అక్రిడిటేషన్ కార్డు కలెక్టర్ సంతకం ఫోర్జరీ

జిల్లా కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ కార్డును తయారు చేసినట్లు గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ఇలాంటి నకిలీ, బోగస్ మీడియా అక్రెడిటేషన్ కార్డులను తయారు చేయడం, వినియోగించడం చట్టవిరుద్ధమని పేర్కొన్న ఎన్. పద్మశ్రీ.. అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, ప్రభుత్వ శాఖలు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.


GOVERNMENT OF TELANGANA
INFORMATION & PUBLIC RELATIONS DEPARTMENT
PRINT MEDIA
PENDEKAR SRINIVAS
Designation : NIZAMABAD STAFF REPORTER
Organization :
Card No : V1NTS-NZB-2025-087
Place of Work : NIZAMABAD DISTRICT
Valid Up to : 30-04-2028
P. Srinivas
Signature of Card Holder
Dist. Collector, Nizamabad

## మైనర్ బాలికతో అసభ్య ప్రవర్తన.. నిందితుడి అరెస్ట్

**పోక్సో చట్టం కింద కేసు నమోదు**

**మన దునియా; సెప్టెంబర్ 12:**



లక్షెట్టిపేట: మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన ఆరోపణలపై పెండెం సతీశ్‌ను లక్షెట్టిపేట పోలీసులు అరెస్టు చేశారు. లక్షెట్టిపేట గోదావరి రోడ్డులో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ధర్మపురికి చెందిన ఓ మహిళ తన అనారోగ్యంతో ఉన్న మైనర్ కుమార్తెను సతీశ్ వద్దకు తీసుకెళ్లగా, బాలిక పట్ల అతడు అసభ్యంగా ప్రవర్తించినట్లు బాలిక తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేశ్ తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## గణేష్ ఉత్సవాలకు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**మన దునియా,సిరిసిల్ల జిల్లా:సెప్టెంబర్ 12**

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావర ణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సిరిసిల్ల పోలీస్ సర్కి ల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహ కులు పోలీసు, విద్యు త్ శాఖల సూచనలు, నిబంధనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్‌లో గణేష్ మండ పాల నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పట్టణ పోలీసులు సమావేశం నిర్వహించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించా ల్సిన నియమ నిబంధనలపై పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అవగాహన కల్పించా రు.విగ్రహాల ప్రతిష్ఠా పన సమయంలో ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బం దులు కలగకుండా మండపాలను ఏర్పా టు చేసుకోవాలని సూచించారు. పూజా కార్యక్రమా లను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలనిసౌండ్ సిస్టమ్ వినియోగంలో నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిర్ణీత సమయం తర్వాత శబ్ద కాలుష్యానికి కారణమయ్యే విధం గా సౌండ్ సిస్టమ్ వినియోగించరాదని స్పష్టం చేశారు. నిమజ్జనం సమయం లో నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసు శాఖ సూచనలు, భద్రతా నిబంధనలు పాటించాలని అధికా రులు సూచించారు. ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించా లని కోరారు.

## మానవత్వం చాటుకున్న చింతకాని సర్పంచ్ మనోహర్ బాబు

**మన దునియా,చింతకాని:సెప్టెంబర్ 12**



చింతకాని గ్రామ నివాసి సూరబోయిన వెంకటేశ్వర్లు ఎవరు లేక ఒంటరి జీవితాన్ని గడిపేవాడు. అతనికి కనీసం ఇంటి వసతి కూడా లేక పాత ఎమ్మార్వో ఆఫీస్ లో తలదాచుకుంటూ తన జీవనాన్ని గడిపేవాడు. గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం మరణించడంతో ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మనోహర్ బాబు చొరవ తీసుకొని కోలా నాగేశ్వరరావు మరియు బంధుమిత్రుల సహకారంతో ఈరోజు దహన సంస్కారాలు నిర్వహించి వారి మానవత్వాన్ని చాటుకున్నారు.

## పేటలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

**మురుగునీటిలోనే దుకాణదారుల అవస్థలు**



**మన దునియా,చిలకలూరిపేట**

పట్టణంలోని మార్కెట్ యార్డ్ ముందున్న సర్వీస్ రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేకపోవడంతో, కొద్దిపాటి వర్షానికే మురుగునీరు, వర్షపు నీరు ఏకమై రోడ్లపైనే నిలిచిపోయి చెరువులను తలపిస్తున్నాయి. ఇక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, అటుగా వెళ్లే కార్ల టైర్లు పూర్తిగా మునిగిపోయే స్థాయికి రోడ్లపై నీరు చేరుకుంటోంది. తమ దుకాణాల ముందు రోజుల తరబడి ఈ మురుగునీరు నిలిచిపోతుండటంతో రాకపోకలకు, వ్యాపారాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, దుర్వాసనతో రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని స్థానిక దుకాణదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## సుబ్రహ్మణ్యం ఆరోగ్యంపై కొండా సురేఖ ఆరా

**ఆసుపత్రికి వెళ్లి పరామర్శ..**

**మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన.**

**మన దునియా,వరంగల్: సెప్టెంబర్12**



మాజీ ఓఎస్డీ సుమంత్ తండ్రి శ్రీ నార్ల సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు శ్రీమతి కొండా సురేఖ శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి సుబ్రహ్మణ్యం ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ఆయనకు అవసరమైన మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులకు సూచించారు. సుబ్రహ్మణ్యం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కొండా సురేఖ ఆకాంక్షించారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తాం : సీపీ సాయిచైతన్య

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**




నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తామని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. డ్రంక్ డ్రైవింగ్ రూ.కోటికి పైగా జరిమానాలు..సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ.. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పీఎస్ పరిధుల్లో ఆరు వారాల్లో డ్రంకన్ డ్రైవ్? కేసుల్లో 1,784 మంది పట్టుబడ్డారన్నారు. వారిని నిజామాబాద్?, బోధన్ అర్మూర్ కోర్టుల్లో హాజరుపర్చగా 124 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించామని తెలిపారు. మిగిలిన వారికి రూ. రూ.కోటికి పైగా జరిమానా వేశామని చెప్పారు. ఈ నెల 2వ తేదీ నుండి 12వ తేదీ వరకు జిల్లాలో వాహన తనిఖీలు నిర్వహించి, మొత్తం 1,784 కేసుల నమోదు చేశామన్నారు.

కఠిన నిబంధనలు..

ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీపీ పేర్కొన్నారు. వాహనాదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పక తమ వెంట ఉంచుకోవాలన్నారు. డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారి లైసెన్స్ ఆర్నెళ్లపాటు సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపి రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్స్? లభించదన్నారు.మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్?షీట్ నమోదు చేస్తామని తెలిపారు.

## కర్షకుల కన్నెర్ర.. కరెంట్ కోతలపై ట్రాన్స్‌కో ఎస్ఈ ఆఫీస్? ముట్టడి

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా**

కామారెడ్డి : కామారెడ్డి పవర్ కట్స్ వ్యవసాయానికి 18 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ ఆధ్వర్యంలో రైతులు ఆదోళన చేశారు. ఈ మేరకు శనివారం కామారెడ్డి విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.

కామారెడ్డి రైతే రాజు అనేది మాటలకే..

రైతే రాజు అనేది మాటలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ కోతలకు నిరసనగా ప్రధాన రహదారిపై ఒకవైపు దిగ్బంధించారు. రైతుల ఆందోళన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. కిసాన్ సంఘ్ నాయకులు, రైతులు మాట్లాడుతూ.. ప్రస్తుతం అరకొర విద్యుత్ సరఫరాతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. గంటకోసారి ట్రిప్ అవుతుండటం, తీవ్ర లో-వోల్టేజీ సమస్యతో మోటార్లు కాలిపోతున్నాయని వాపోయారు. 5 నుంచి 6 గంటలు కూడా సరిగా కరెంట్ రావడం లేదని, దీంతో పెట్టిన పెట్టుబడి కూడా దక్కే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను ప్రభుత్వం ఆదుకోవాలని, కరెంట్ కోతల వల్ల పంట నష్టం జరిగితే ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



## ఇంచార్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి దారావత్ దుర్గా ప్రసాద్





**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ వలన కక్షిదారులకు చట్టాల ప్రయోజనాలు త్వరితగతిన అందుతాయని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ దారావత్ దుర్గా ప్రసాద్ అన్నారు.జాతీయ లోక్ అదాలత్ ను జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం ఆయన న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.రాజీపద్ధతిన న్యాయ వివాదాలను పరిష్కరించుకున్న న్యాయార్థులు సంతోషకరమైన జీవనాన్ని కొనసాగిస్తారని తెలిపారు.సివిల్, క్రిమినల్ కేసులలో కోర్టు వెలుపల ఎన్నో పంచాయతీలు జరిగి చివరికి కోర్టులో రాజీపడి పరిష్కరించుకోవడం ముదావాహమని అన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులు అద్భుతమైన అవకాశాన్ని కల్పించి కక్షిదారుల మధ్య సూహృధ్భావ వాతావరణాన్ని కల్పిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కక్షిదారులు న్యాయవాదులతో సంప్రదించి సముచితమైన పరిష్కారం దిశగా అడుగులు వేయాలని కోరారు.న్యాయసేవల చట్టంతో ఎనలేని ప్రయోజనాలు చేకూరుతాయని జడ్జి దుర్గా ప్రసాద్ వివరించారు. అదనపు జిల్లా కలెక్టర్ భుజంగ రావు మాట్లాడుతూ కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో ఎన్నో వెలుసుబాట్లు కోర్టులు కల్పిస్తున్నాయని అన్నారు. లోక్ అదాలత్ అంటేనే ప్రజా కోర్టులని ప్రజలు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోర్టులలో కోర్టు ఫీజు చెల్లించి సివిల్ కేసులు వేసినవారు వాటిని లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్న వాటికి తిరిగి కోర్టు ఫీజు చెల్లించడంలో జరుగుతున్న జాప్యాన్ని తొలగించడానికి జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే విదంగా అందరిని ప్రోత్సహించినామని నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ప్రకాష్ యాదవ్ తెలిపారు. పౌరుల మధ్య కక్షలు, కార్పణ్యాలు ఉండరాదనే లక్ష్యంతో ఉన్నామని, సమాజంలో శాంతిభద్రతలు సజావుగా ఉంటేనే సమాజానికి మంచిదని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జిలు వడ్డి హరి కుమార్, పాముజుల శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ ప్రజలకు న్యాయసేవలు అందించడంలో తమవంతు బాధత్యలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక మంచి సమాజ నిర్మాణానికి న్యాయసేవ సంస్థ భాగస్వాములతో కలిసి నడుస్తున్నామని వారు పేర్కొన్నారు. సివిల్, రాజీపడదగిన క్రిమినల్ కేసులను పేర్కొన్నారు. సివిల్, రాజీపడదగిన క్రిమినల్ కేసులను త్వరతగతిన పరిష్కరించుకుని కక్షిదారులు తమ దైనందిన పనులలోకి వెళ్లి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభిలషించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ మాట్లాడుతూ మునుటిలాగానే జాతీయ లోక్ అదాలత్ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ సంస్థ లక్ష్యాలు, ఆశయాలు వివరించారు. కార్యక్రమంలో జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్స్ అంబెం బాలరాజు, నూర్జహన్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ మహమ్మద్ షాదుల్ల, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ శుభం, బాలాజీ, ప్రమోద్, సీనియర్ న్యాయవాదులు మాణిక్ రాజు,చిన్య నాయక్, ఆశ నారాయణ, రవి ప్రసాద్,పోలీస్ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంక్, భీమా కంపెనీల అధికారులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి చంద్రాయన్‌పల్లిలో రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

ఇందల్వాయి చంద్రాయన్‌పల్లిలో రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సుజాత అనే మహిళ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

నిజామాబాద్ జిల్లా:

ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందారు. ఈ ఘటనలో దుమాల సుజాత అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. కామారెడ్డి నుంచి బడా భీంగల్ వైపు మోటార్‌సైకిల్‌పై దుమాల లింబాద్రి, ఆయన భార్య దుమాల సుజాత ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో లారీ సుజాతపైకి వెళ్లడంతో ఆమె సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఇందల్వాయి ఎస్ఐ సుమలత తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు




కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమలత వెల్లడించారు.

## పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ । ఆదివారం । 13 । 2026



# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?




కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే టీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇన్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టాంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. 1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది. 2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. 3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' టీజర్ ఇదిగో.. నవ్వులతో మొదలై థ్రిల్లింగ్ మలుపు!




తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్లలో విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌లది ఒకటి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ వచ్చింది. తాజాగా విడుదలైన ఈ చిత్రం టీజర్, అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్ ఆరంభం నుంచి త్రివిక్రమ్ మార్క్ స్పష్టంగా కనిపించింది. సరికొత్త లుక్‌లో కనిపించిన వెంకటేశ్, తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో కట్టిపడేశారు. "డబ్బు సబ్బు లాంటిది రా, చేతులు కడుక్కోవడానికే పనికొస్తుంది", కుటుంబం అప్పుల లెక్కలు చెప్పే సన్నివేశాలు, వంటింట్లో జరిగే సంభాషణలు ప్రేక్షకుల పెదాలపై నవ్వులు పూయించాయి. మధ్యతరగతి కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను వినోదాత్మకంగా చూపిస్తూనే, కథలో కీలక మలుపును పరిచయం చేశారు. కుటుంబమంతా కలిసి 'శాఖ 47' అనే పేరున్న ఓ డ్యూప్లెక్స్ ఇంట్లోకి మారడంతో కథ మరో స్థాయికి వెళుతుంది. అంతా సంతోషంగా సాగుతున్న సమయంలో ఓ క్రైమ్ సంఘటన జరగడం, విలన్ ఎంట్రీతో టీజర్ ఒక్కసారిగా సీరియస్ టర్న్ తీసుకుంటుంది. దీంతో ఈ సినిమా కేవలం కుటుంబ కథ మాత్రమే కాదని, ఇందులో థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉన్నాయని స్పష్టమవుతోంది. కామెడీ, ఎమోషన్స్, సస్పెన్స్‌తో కూడిన ఒక సంపూర్ణ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను త్రివిక్రమ్ సిద్ధం చేసినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వెంకటేశ్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. నారా రోహిత్, దివ్యేందు శర్మ, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిశోర్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో భాగమయ్యారు. తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు అదనపు ఆకర్షణగా నిలిచింది. నిర్మాతలు ఈ చిత్రాన్ని గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విడుదలైన కొద్ది గంటల్లోనే విశేష స్పందన రాబట్టుకున్న ఈ టీజర్, సినిమాపై ఉన్న అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

## రచ్చ లేపడానికి రెడీ.. ఒక్క పోస్టుతో 'స్వయంభూ'పై అంచనాలు పెంచేసిన నిఖిల్

యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ చిత్రం 'స్వయంభూ'పై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై నిఖిల్ తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ పంచుకున్నారు. ఒకే సినిమా కోసం 175 రోజులు షూటింగ్ చేయడం, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉండటం తన కెరీర్‌లో ఇదే తొలిసారని ఆయన తెలిపారు. మంచి ప్రయత్నాలకు సమయం పడుతుందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు నిఖిల్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ""స్వయంభూ' ఒక పాన్ ఇండియా చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మంచి పనులకు సమయం పడుతుంది. మేము దాదాపు ఆ దశకు చేరుకున్నాం. ఒకే సినిమా కోసం 175 రోజులు షూట్ చేస్తానని, 2500 గ్రాఫిక్స్ షాట్లు ఉంటాయని నేను ఎప్పుడూ ఊహించలేదు. కానీ... రచ్చ లేపడానికి రెడీ. త్వరలోనే విడుదల తేదీ ప్రకటన ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది. ఇటీవల హీరోయిన్ సంయుక్త పుట్టినరోజు సందర్భంగా, ఆమె పోషిస్తున్న 'భూమి' పాత్రకు సంబంధించిన ఒక బీటీఎస్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె పడిన కష్టం స్పష్టంగా కనిపించింది. ఈ సినిమా కోసం సంయుక్త ఎంతో ధైర్యంగా ఒక ప్రమాదకరమైన స్టంట్ చేశారని దర్శకుడు భరత్ కృష్ణమాచారి గతంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లిలో చిత్రీకరించిన ఒక సన్నివేశంలో, కింద నది ప్రవహిస్తుండగా కేవలం ఒకే ఒక్క హార్నెస్ సాయంతో ఆమె రెండు రోజుల పాటు తాడుపై వేలాడుతూ పర్వతాన్ని అధిరోహించారని వివరించారు. ఈ సినిమా కోసం హీరో నిఖిల్ కూడా వియత్నాం వెళ్లి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. రెండు చేతులతో కత్తి యుద్ధం చేయడంలో ఆయన ప్రావీణ్యం సంపాదించారు. కేవలం హీరో, హీరోయిన్లు మాత్రమే కాకుండా సినిమాలో నటించిన వందలాది మంది సహాయ నటీనటులకు కూడా వియత్నాం నుంచి వచ్చిన నిపుణులతో కత్తి యుద్ధంలో శిక్షణ ఇప్పించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో దాదాపు 60 రోజుల పాటు భారీ క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. భారతీయ సాంస్కృతిక వారసత్వపు మూలాలతో, ఒక యోధుడి గాథ ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న 'స్వయంభూ' విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





## నా సినిమాలను నేను చూడలేను: ప్రీతి జింటా

**కొంత విరామం తర్వాత గ్రాండ్ రీఎంట్రీ ఇస్తున్న ప్రీతి జింటా**

**స్క్రీన్ పై తనను తాను చూసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని వెల్లడి**

**సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేదని అనిపిస్తుందన్న ప్రీతి**

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సిండ్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com